

అమ్మబాబోయ్! అవుతే వేసి పోర్షను వచ్చినా వెయ్యను''—మొదటిరోజు రిహార్సల్సు హాలులో కంఠం ప్రతిధ్వనించింది.

'డ్రమాటిక్ అసోసియేషన్'' కార్యదర్శి రామం వచ్చి వెలక్కాయ పడ్డట్లయింది.

ఒరేయ్—రావూ నీకో శతకోటి దండాలు! డైరెక్టరుతో ప్రిన్సుపాల్ నా నెత్తిన అక్షంతలు వేయించకు. సెలవుల్లో ఇంటికి పంపిన ంతానేర్చుకొని ''కల్చరల్‌వీక్'' ఒక వారం ఉందనంగా ఇలా గొడవచేస్తే !—మా అమ్మవుగదూ''రామం బతిమాల సాగాడు.


నాకు ముందుగా చెప్పారేమిటి—ఇందులో ఆ'గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్' యిన్ పోర్షనువేస్తుందని''..... రావు గర్జించాడు.

అయినా నీకు పార్వతంటే అంత భయుంఎందుకురా?'' — సత్యం పొడిచాడు.

'ప్రిన్సుపాలుగారి కూతురుకదరా'' — రంజనువెక్కిరింపుగా అన్నారు.

'అబ్బెబ్బె! నాకా? భయమా? అలాంటిమీదేలేదే!'' రావు తడబడ్డాడు.

'మరి లేకపోతే ఏమిటిరా వెధవా ఈ వాగుడు?హాయిగా అందాల పక్కన నటించే అవకాశంలభించిందని ఆనందపడక—అమ్మబాబో



"ఫిజిక్సంటే ఇంతేనండి" అంది పార్వతి-రావుతో. ఆమె మొహంలో గర్వం, ఆనందం తొణికిసలాడాయి. రావు అవమాన భారంచే కృంగిపోయాడు. ఇంతకూ జరిగింది ఏమిటో?

"ఒరేయ్!—నిజంగా వాడిమాటలు విని మోస పోకు! అందాలభరిణ ప్రక్కన నటించే అవకాశం దొరికిందికదా అని ఉబ్బిపోయి—ఏమయినా కోతి వేషాలు వేశావో—చెంపకు చెయ్యి పరంబగు—తదనుగుణంబుగా అయ్యగారి కంట నీరాదేశంబగు" అన్నాడు రంజన్ నవ్వుతూ.

"ఆ! వీడి కామాత్రం ధైర్యం ఎక్కడేడిచిందిరా! నాటకంలో నటించడానికి భయపడేవాడికి కోతివేషాలు వెయ్యటం కూడ చేతనవునా?" రావుని ఎలాగయినా ఒప్పిద్దామని రామం అన్నాడు.

రావు తనకి పెద్ద అవమానం జరిగినట్టు భావించాడు.

"ఒరేయ్! మీరంతా నన్నో చవటదద్దమ్మ క్రింద కట్టేసి — మీరేదో పెద్ద రసికులయినట్టు మాట్లాడతారేం! ఆ అమ్మాయితో నటించటానికి భయం కాదు ఇష్టంలేక, ఆ అమ్మాయి మీద కోపంచేత" — అన్నాడు.

"ఎందుకో పాపం—అబ్బాయిగారికి అలుక" రంజన్‌సందేహం.

"వీడి దేవానందు క్రాపుని చూచి— "ఈవినింగ్ కేప్" అని పేరు పెట్టలేదూ — అందుకు, సత్యంగట్టిగా అన్నాడు

వీడు మాత్రం—ఆ అమ్మాయిని "గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, అని అనటంలా" రంజన్ అటు వేపు వకాల్తా పుచ్చుకొన్నాడు.

"చాలించండిరా మీ వ్యాఖ్యలు!" రావు గట్టిగా అరచాడు.

"ఒరేయ్ మీరూ కాసేపాగండిరా. వాడసలే ఏడుస్తుంటే మధ్యమీ గొడవేమిటి! ఓరే రావూ నీకు భయమయితే ఆ అమ్మాయితో కాస్త ఎక్కువ పరిచయం అయితే అదే పోతుంది. ఇహ కోపమన్నావా—ఈ డ్రామాల విషయంగా తీర్చుకో వచ్చులేరా—లే—ఆ అమ్మాయి వచ్చే వేళ అయింది అ"న్నాడు రామం అనునయంగా.

"ఒకవేళ—ఈ మాటు తనుకే అవమానం జరిగితే—సోమవారం—కాలేజి ఎగ్జిబిషన్స్‌లో తీర్చుకోవచ్చులే!"

రావుకి అవమానంతోపాటు ఆవేశం కూడ కలిగింది. తనన్ని అవస్థలుపెట్టి ఏడిపిస్తున్న ఈ దుష్టచతుష్టయంపైనా—దీనికంతకూ మూల కారణమైన పార్వతిమీద ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు.

ఇంతలో పార్వతి నలుగురైదుగురు ఆడపిల్లలతో నవ్వుతూ హాలులో ప్రవేశించింది. రావుకి ఆమెకి ఒక్కక్షణం పడదు. అతన్ని చూస్తున్నకొద్దీ ఆమె కతనిని ఏడిపించాలనిపిస్తోంది.

'నమస్కారం రావుజీ' అంది దగ్గిరగా వచ్చి.

'శతకోటి వందనాలండీ' రావు తనకోపం అంతా కలిపి వ్యంగంగా అన్నాడు.

"ఏమండోయ్—ఎవరిమీద కోపమో అంతా మామీద చూపెడుతున్నారు" గిల్లి కజ్జా పెట్టుకోసాగింది పార్వతి.

సత్యం—రంజన్ ఆమె సౌందర్యావలోకనంలో మునిగిపోయారు.

పరిస్థితి ఇంక మించిపోతుందని గ్రహించి రామం—'ఏమండోయ్—టైమవుతోంది. తొందరగా మొదలెడుదాము' అంటూ రిహార్సల్సు మొదలెట్టించాడు.

గంటలో రిహార్సల్సు చివరికి వచ్చాయి. చివర్లో పార్వతి పోర్షన్ మర్చిపోయింది. ఇంతవరకు ఆమె నేడిపించటానికి కారణం దొరకని రావుకు సదవకాశం లభించినట్లయింది.

"ప్చ్!—పాపం" అన్నాడు బిగ్గరగా.

పార్వతికి ఎదురుదెబ్బ పడ్డట్టయింది. "ఏమండోయ్—మీ జువాలజీ అసర్సు వాళ్ళం కాము—బట్టీపట్టడంలో మాత్రం ప్రథములుగా రావటానికి"— అంది.

"మీ ఫిజిక్సు అసర్సువాళ్ళ ననబోయి పొరపాటున మా కన్వయించారేమో?" అన్నాడు రావు.

"చూద్దాంగా మీ జువాలజీవారి గొప్ప—రేపటి ఎగ్జిబిషన్‌లో" అంది.

"మీ ఫిజిక్సువాళ్ళ సంగతీ తేలిపోతుందిగా!" అన్నాడు రావు.

"చూద్దాంగా" వెటకారంచేసింది పార్వతి.

రిహార్సల్సు అయిపోయాయి. రామం పరుగెత్తిపోయిన గుండెను మళ్ళీ చేతబట్టుకొని, ఈ యుద్ధం రిహార్సల్సు మొదట రాకుండా—చివర వచ్చేలా కృపచూపిన భగవంతుడికి సెల్యూట్‌కొట్టి—రేపు అదేవేళకి కలుసుకోవాలని అందరితోచెప్పి రిహార్సల్సు ముగించాడు.

అందరూ బయలుదేరారు. పార్వతి దర్జాగా తన చేతి సంచిలోంచి ఒక "ఈవినింగ్ కేప్" తీసుకొని నెత్తినపెట్టుకొంది. రావు మొహం ఆముదం తాగిన వాడిలా తయారయింది. అమ్మాయిలంతా నవ్వారు. మన మిత్రబృందం తెల్లమొహం వేసింది. పెద్ద హాలులోంచి అందరూ నడవసాగారు. పార్వతి గర్వంగా చకచకా నడుస్తూ తలుపు దగ్గిరకు వెళ్ళింది. తలుపువెనుక రావు మధ్యలో వెళ్ళి వేసిన 'గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్' బొమ్మ వెక్కిరిస్తూ కనబడింది. దీంతో ఆమె బిత్తరపోయింది.

# అంతిమ విజయం

మిత్రబృందం మొహాలు వికసించాయి.

పార్వతి "ఎగ్జిబిషన్‌లో చూపనివడతా రావూ' అనుకొంటూ కోపంతో తలుపును తోసుకుని బయట పడ్డది.

"ఏరా రామం. ఇప్పుడేమంటావు? ఆ అమ్మాయంటే నాకు భయమా?" అన్నాడు రావు.

"అబ్బే!—నీ కా ఛీ! ఛీ! అదేం లేదురా' వ్యవహారం బెడిసికొట్టిందంటే 'డ్రమాటిక్ అసోసియేషన్' కార్యదర్శిపదవికి తిలోదకా లొదులుకోవలసివస్తుందని"— అన్నాడు రామం.

"ఏమయినా రావూ అంతిమ విజయం నీదేనోయ్' అన్నాడు రంజన్.

మిత్రబృందాని కానాడు బలవంతాన రావు నెత్తిన చేతులుపెట్టవలసిన పని ఏర్పడలేదు. రావే స్వయంగా కాంటీన్‌లో ఓ ఐదు రూపాయల హస్తం నెత్తిన పెటు కొన్నాడు.

*    *    *

ఆరోజు ఎగ్జిబిషన్ మొదటిరోజు. రావు ఇంట్లో దువ్వినతలనే పదిమాట్లు దువ్వుతూ, ఇంతలేసి తన క్రాపు ఆ పార్వతికి ఈ'వినింగ్ క్యాప్'లా ఎందుకు కనబడ్డదో సందేహంలో పడ్డాడు రావు.

"ఒరేయ్ రావూ" వీధిలోంచి కేకలు వినబడ్డాయి.

"జువాలజి హెడ్' అన్న బ్యాడ్జి తగిలించుకొని వీధిలోకి ఊడిపడ్డాడు.

"ఏమిట్రా—హెడ్ ఆఫ్ అసోసియేషన్ ఇంత ఆలస్యంగావస్తే ఎలా'—సత్యం" నవ్వాడు.

"అవనీయురా పాపం. మేకప్" రంజన్ అన్నాడు.

"బయలుదేరండ్రా—వెధవాయిలూ!'—అంటూ సైకిల్ పెడల్‌ని ఒక్క తొక్కు తొక్కాడు రామం. మిత్రబృందం బయల్దేరింది.

"ఒరేయ్ రావు ఒక్క కొత్త వార్త!"

ఐదా రేళ్ళ పిల్ల రెండు చేతుల్లో బటానీలు, వేరుశనగకాయలు పట్టుకొని, అవి దాచుకోడం కుదరక ప్రక్కనున్న ముసలమ్మతో—

అవ్వా; అవ్వా!...నీకు పళ్ళున్నాయా?

"లేవె మనమరాలా! ఉన్న పళ్ళన్నీ ఊడిపోయాయి."

"అయితే ఇవి కాసేపు నీ దగ్గరుంచుతావా?"

పీటర్ సింగ్ (ఉయ్యూరు)

"ఏమిటి?" అన్నాడు రావు సైకిలు వేగం హెచ్చించుతూ.

"ఫిజిక్సు—ఎగ్జిబిషన్ హెడ్ ఆఫ్ అసోసియేషన్ ఎవరో తెలుసా?" రంజన్ అన్నాడు.

"ఎవరేమిటి?—కొంపతీసి మన 'గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్' కాదుగా?" రావు సందేహం.

"లక్షణంగానూ—సందేహం లేకుండానూ—ఫిజిక్సు హెడ్ ఆఫ్ అసోసియేషన్—ప్రిన్సుపాలిగారి కుమారీమణి అయిన—మిస్ పార్వతీదేవిగారు' రామం ఏకరువు పెట్టాడు.

"నిజమా? కోతలా?"—

"కోతలు కోయవలసిన అవసరం ఏంట్రా మాకు స్టయిల్‌గా బ్యాడ్జి తగిలించుకొని—ప్రిన్సుపాల్‌గారి కారులో—అరడజను అమ్మాయిలతో వెళ్తుంటే — ఇప్పుడే మా యీ అరడజను కన్నులతో చూచాము' అన్నారు అంతాను—ఏకగ్రీవంగా.

రావు ఆలోచనలో పడ్డాడు. కల్చరల్ వీక్‌కి ముందు పార్వతి అన్నమాటలు గుర్తుకొచ్చాయి. ఏమయినాసరే—ఈమాటు ఆ అమ్మాయి వెధవవేషాలు వేసిందంటే తప్పక బుద్ధిచెప్పాలి! ప్రిన్సుపాల్ గారి కూతురయినంతమాత్రాన అంత గర్వమా? అనుకొన్నాడు. ఇంతలో యూనివర్శిటీ బిల్డింగ్సు సమీపించాయి. సైకిళ్ళను సైకిల్‌స్టాండ్స్‌లో పడేసి నెమ్మదిగా లోపలకు బయలుదేరారు. బిల్డింగ్స్ అన్నీ జండాలతో, తోరణాలతో కళకళలాడుతున్నాయి. అమ్మాయిలు—అబ్బాయిలు హుషారుగా అటూ ఇటూ తిరుగుతున్నారు. అన్నిటినీ పరిశీలిస్తూ ప్రొఫెసర్లు, లెక్చరర్లు తిరుగుతున్నారు. రంజన్—సత్యం, టా టా చెప్పేసి కెమిస్ట్రీశాఖ వైపు వెళ్ళిపోయారు. రావు, రామం తమ "జువాలజీ అసోసియేషన్' వైపు బయలుదేరారు.

జిందాబాద్!—మిస్టర్ జువాలజీ హెడ్!

రావు ప్రక్కకు తిరిగి చూచాడు. నల్లనిచీర ధరించి, లేత ఎరుపురంగు జాకెట్ ధరించి, నవ్వుతున్న పార్వతి కనబడింది. ఆమె వాలుజడ బుజాలమీదుగా ముందుకువచ్చి, నల్ల త్రాచుపామును గుర్తుకు తెస్తుంది. రావుకి ఆమెపై ఎంతకోపంగా ఉన్నా—ఆమె అందానికి ముగ్ధుడై —ఆమెవైపే చూస్తూ నుంచుండిపోయాడు.

"జిందాబాద్ రావుగారూ" మళ్ళీ అందామె.

"నమస్తే!" అనేసి వెళ్ళిపోయాడు. వెనక నవ్వుల వర్షం.

హాలులోకి అడుగుపెడుతూనే బి. యస్ సి. స్టూడెంట్సు ఎదురయి 'సార్ ఇవి ఎలా అరేంజ్ చెయ్యాలి. దీని అర్థం ఏమిటి?'— అని అడుగుతుంటే—తన 'సీనియారిటీ' దర్జాను చూపెడుతూ సమాధానాలుచెప్పి ముందుకు సాగిపోయాడు రావు.

"ఒరే రామం. నీకిచ్చిన బ్రాంచ్‌ని ఎలా అరేంజ్ చేశావు"

"రారా చూపెడతా' అంటూ లాక్కెళ్ళాడు రామం. అంతా చూచాక అమోఘంరా అన్నాడు రావు.

"నీవు గీచి ఇచ్చిన ప్లాను ప్రకారమే అరేంజ్ చేశాను'— అంటూ రావు బ్రాంచ్‌కి వచ్చారిద్దరూ. రావుకి చేపలశాఖ వచ్చింది. రావు నాన్నగారు ఫిషరీ డిపార్టుమెంట్—డైరెక్టర్‌గా పని చేస్తున్నందున

రావు రక రకాల చేపలు—జలగలు తెచ్చి అందంగా ఆకర్షణీయంగా అమర్చాడు. చాలా బాగుందన్నాడు రామం.

"వాళ్ళ — ఫిజిక్సువాళ్ళు ఇలా ఏర్పాటు చేయ గలరంటావా? ఈ బ్రాంచ్ చూస్తే చాలు— పార్వతి హడలు కావాలి' అన్నాడు రావు గర్వంగా.

"ఏమోరా భాయి! ఎగ్జిబిషన్ మొదలుపెట్టే టైం అయింది. నీవు మాత్రం లేనిపోని గొడవలు నెత్తికి తెచ్చుకోక—రామం తన బ్రాంచి వాలంటియర్స్ దగ్గిరకు వెళ్ళిపోయాడు.

ఎగ్జిబిషన్ మొదలుపెట్టారు. జనులు వరుసగా లోపలికి వస్తున్నారు. ఒక్కొక్క బి. యస్.సి. విద్యార్థి ఒక్కొక్క టేబిల్ దగ్గిర నుంచోని వివరిస్తున్నారు వారికి. మా ఎమ్. ఎస్. సి. విద్యార్థుల దర్జా చూడండి—నా లీడర్‌షిప్ పరాక్రమం చూడండి అన్నట్లు రావు ఇటూ అటూ పచారు చేస్తూ "సూపర్‌వైజ్ ' చేయసాగాడు. ఓ గంట గడిచేసరికి ఈ ఉద్యోగం విసుగనిపించిం దతనికి. తన అసోసియేషన్‌ను బాగా ఏర్పాటు చేశావన్న నమ్మకం గర్వం కుదిరాయి. ఇతరుల సెక్షన్లు చూడడానికి బయలుదేరాడు. కెమిస్ట్రీ సెక్షన్ అంతా పూర్తిగా చూచాక, ఫిజిక్సు వైపు బయలు దేరాడు రావు. వెళ్ళటానికిముందు రావుకి రంజన్ జాగ్రత్త, పార్వతి లీడర్ అని హెచ్చరించాడు.

"ఏడిసిందిలే!"—అంటూ బయలుదేరాడు.

"జిందాబాద్ రావుజీ" రావు చిరాకుతో చూచాడు. పార్వతి నవ్వుతోంది.

"ఏమిటిలా వచ్చారు?"—అంది.

"చూద్దామని"

"రండి. నేను చూపెడతా — మొదట ఏ బ్రాంచికి వస్తారు" - ప్రశ్నించింది. ఆ ప్రశ్న లోనూ హేళన గోచరించింది రావుకి.

"మీరేశాఖ 'లీడ్' చేస్తున్నారు"—అడిగాడు.

"ఎలెక్ట్రిసిటీ !"

"అటువైపే వెడదాం. పదండి"—అన్నాడు. మనసులో అతనికి ఏం గొడవ చేస్తుందో అని సందేహంగానే ఉంది. పార్వతి ఒక్కొక్కదాన్ని వివరిస్తూ గర్వంగా రావును ముందుకు తీసికెళ్ళింది. ఆమె కూడ చాలా బాగా ఏర్పాటుచేసింది. కాని రావుకి అది బయట చెప్పాలనిలేదు. ఇద్దరూ నెమ్మదిగా మూడోబల్ల దగ్గరకు వచ్చారు. వివిధ శాఖలకు చెందిన చక్కటి పుస్తకాలు — చక్కని అట్టలతో ఆకర్షణీయంగా అమర్చబడి ఉన్నాయి దానిమీద. పార్వతివైపు చూచాడు దీని—ప్రత్యేకత ఏమిటన్నట్లు. ఆమె ప్రక్కనున్న వాలంటియర్‌తో మాట్లాడుతూ ఉంది. రావు మళ్ళీ బల్లమీదకి దృష్టి మళ్ళించాడు. "జువాలజీ' అన్న పుస్తకం. కొట్టవచ్చినట్లు కనబడుతోంది. రావు ఇక ఆగలేక పోయాడు. చేతో ఒక మాటు అట్టను తిరగేశాడు

అంతే! రావు 'అమ్మో' అంటూ చెయ్యి వెనక్కి లాగుకొన్నాడు. అతనికి కొట్టిన షాకు అయిదారు సెకండ్లవరకతన్నీ లోకంలోకి తేలేదు. పార్వతి కలకల మంటూ నవ్వుతోంది. రావు ఆమెవైపు తీక్షణంగా చూచాడు.

"ఫిజిక్సంటే ఇంతేనండీ!" అంది పార్వతి గర్వంగా. చుట్టూఉన్న వాలంటియర్సు పకాలుమన్నారు. పార్వతిమొహంలో "జువాలజీ అసోసియేషన్ హెడ్ కే" షాకు నిచ్చామన్న గర్వం, రావుకి తగిన శాస్తి చేశానన్న ఆనందం, సంతృప్తి గోచరిస్తున్నాయి. రావు అవమానభారంచే కృంగి పోయాడు. తను ఇంత తెలివితక్కువగా ప్రవర్తించానెందుకని వాపోయాడు. తనకు షాకు నివ్వాలనే, జువాలజీ పుస్తకంలోకి కరెంట్ అరేంజ్ చేసిందని అర్ధంచేసుకొన్నాడు. పార్వతి ఇంకా నవ్వుతోంది.

"నాకు తెలుసు మిస్ పార్వతీ—ఈ హాలులోకి అడుగుపెట్టగానే ఇలాంటి షాకు ఏమయినా బహుమతిగా లభిస్తుందని తెలుసు! కాని ఇంత తొందరగా మిగతా బ్రాంచీలేవీ చూడకముందే ఇస్తారని ఊహించలేదు. ఇలా అవుతే మీకు ప్రేక్షకులు తక్కువవుతారు. సెలవు తమ సత్కారానికి ధన్యవాదాలు' చరచరా వెళ్ళిపోయాడు రావు అక్కడ నుంచి. వెనక మామూలుగ నవ్వుల వర్షం.

మధ్యాహ్నం భోజనాల వేళయింది. వాలంటియర్స్ అంతా భోజనాలకి వెళ్ళిపోతున్నారు. రావు తన బ్రాంచ్ చివర టేబిలుమీద వాలిపోయి ఉన్నాడు. జరిగిన అవమానంతో అతని హృదయం దహించుకపోతోంది. 'ఫిజిక్సంటే ఇంతేనండి' అన్న పార్వతివాక్యం అతనిలో ప్రతిధ్వనిస్తోంది. జువాలజీ అసోసియేషన్ హెడ్ కే షాకునిచ్చామని కాలేజీలో డబ్బాచాటతారని రావుకి తెలుసు. తనకే కాక తన సెక్షన్‌కంతా అవమానం జరిగినట్టు భావించాడు రావు. అతనిలో ప్రతీకారవాంఛ రేకెత్తింది. కాని ఏమార్గం గోచరించలేదు. భగవంతుడులేడు — ఆటమ్‌కు సెల్యూట్ కొడతా అనే రావు భగవంతుని ప్రార్థిస్తూ లేచి నుంచున్నాడు ఇప్పుడు. ఇంతలో అతని కండ్లలో వెలుగొచ్చింది. కుళాయిదగ్గిర కెళ్ళి మొహం ఓమాటు కడుక్కొన్నాడు. క్రాఫు నోమాటు సర్దుకొని జేబు చూచుకొన్నాడు. పద్నాలుగు రూపాయలున్నాయి. టైము పన్నెండున్నర కావస్తోంది. భోజనం చేయకుండా యూనివర్సిటీ బిల్డింగ్సునుండి బయటికొచ్చాడు టాక్సీ ఎక్కి ఫిషరీ ఆఫీసుకి బయల్దేరాడు. ఫిషరీ డైరెక్టరయిన వాళ్ళ నాన్నగా రప్పుడే ఇంటికి వెడుతున్నారు. రావునిచూచి 'ఏమిట్రా ఇలా వచ్చావు' అన్నారు.

"ఏం లేదండీ కొన్ని కొత్తరకం చేపలు తీసుకెడు దామని' నసిగాడు రావు.

'నిన్న తీసుకెళ్ళినవి చాలవూ—సరే అసిస్టెంట్ డైరక్టర్ని పిలు' అంటూ రావునాన్న అసిస్టెంట్ డైరెక్టరుకి రావుకు కావలసిన చేపలు ఇమ్మని చెప్పారు.

"మీరు ఎగ్జిబిషన్ చూడటానికి ఎప్పుడు వస్తారండీ" అడిగాడు రావు.

"సాయంకాలం నాలుగుకి' అనేసి వెళ్ళిపోయా రాయన ఇంటికి.

రావు తనకు కావలసిన చేపలన్నీ అరగంట ఏరుకొని తీసుకొన్నాడు. తరువాత చివరకు నాలుగు 'రే చాపలు' కావాలన్నాడు.

"సార్—సార్" గాభరాగ అన్నాడు అసిస్టెంట్ డైరెక్టరు. "అవి చాల ప్రమాదంసార్—ఇండియా చుట్టుపట్ల దొరకవు ! అన్నాడు

"ఫరవాలేదులెండి" రావు చాలా బలవంతం చేశాడు. ఆయన సందేహిస్తూనే రావుని నాలుగు "రే—చేపలు" తీసుకో నిచ్చాడు.

* * *

మధ్యాహ్నం మూడున్నరవుతోంది. అప్పటికే కాలేజంతా పాక్కిపోయింది జువాలజీ హెడ్‌కు జరిగిన అవమానం. రామం కంగారుగా వచ్చి సంగతేమిటని అడిగాడు రావుని. రావు నవ్వి ఊరుకొన్నాడు. ఇంతలో ముఖద్వారం వద్ద పెద్ద గలభా అయింది. రావు వెళ్ళి చూచాడు. పార్వతి ఓ ఇరవైమంది ఫిజిక్సు అమ్మాయిలతోసహా జువాలజీ వాలంటీ

(31-వ పేజీ చూడుడు)

---

ఒక బిచ్చగాడు రోడ్డుమీద మూర్ఛపడిపోయాడు. జనమంతా గుంపుగా చేరేరు. తలా ఒకటి చెపుతున్నారు.

ఎండదెబ్బ తగిలింది. చెరకు రసం పట్టండి' అన్నాడో వృద్ధుడు.

'అందరూ అడ్డంలేచి గాలి తగలనివ్వండి' అన్నాడో క యువకుడు

'చెరకు పానకం పట్టండి' అన్నాడా వృద్ధుడు.

'అరె! పాపం. ఆసుపత్రికి తీసుకు వెళ్ళండి' అన్నా రెవరో.

'కాదు. చెరకుపానకం పడితే తేరుకుంటాడు' మళ్ళీ అన్నాడు వృద్ధుడు.

ఇలా తలొకసలహా యివ్వటం మొదలుపెట్టేరు కానీ, ఎవరు సహాయం చేయటం లేదు. బిచ్చగాడు లేచి కోపంగా

'అయ్యా మీరందరు నాకు కోపం తెప్పించక కాసేపు ఆవృద్ధుడు చెప్పేది వినండి' అనేసి మళ్ళీ పడిపోయాడు.

ఎం. రామకృష్ణ, (గుంటూరు.)

ర్లతో తగవులాడుతోంది. రావు గొడవ అణిచి "ఏమిటిలా వచ్చారు" అన్నాడు.

"చూద్దామని"—రావు వాడిన వాక్యాన్నే వాడింది పార్వతి.

"రండి నేను చూపెడతా'— తనూ పార్వతి అన్న మాటలే అన్నాడు.

"మీరేశాఖ లీడ్ చేస్తున్నారు? అడిగింది

"చేపలు"

"పార్వతి నవ్వుతూ "అవుతే ఆ బ్రాంచ్‌నే చూద్దాం" అంది.

"వద్దులెండి. పాములూ, పక్షులూ అన్నీ చూశాక దానికి వద్దురుగాని" రావు బయలుదేరాడు పార్వతినీ — ఆమె బృందాన్ని వెంటపెట్టుకొని రావు రే 'షాకు' ఇస్తాడేమోనని పార్వతి జాగ్రత్తగా ఉంది మళ్ళీ ఓమాటు — ఈ జంతువులు 'షాకు' కూడా ఇస్తాయా? — అనుకొంది. ఆమె వూహకు ఆమెకే నవ్వొచ్చింది. రావు పాములని, తేళ్ళని—రక రకాల జంతువులను ముట్టుకొని చెబుతోంటే వాళ్ళకి కొద్దిగా ఆశ్చర్యం వేసింది మధ్య మధ్యలో రావే వాళ్ళని ముట్టకండి జాగ్రత్త' అంటూ హెచ్చరించసాగాడు ప్రొద్దున తను ఇచ్చిన 'షాకు' ఇంత తొందరగా మర్చిపోయాడేమిటి—చెప్మా అని అనుకొంది. అయినా తన జాగ్రత్తలో తను ఉండటం మేలనుకొంది. అన్నిశాఖలు చూపించాక రావు తన చేపలశాఖ దగ్గిరకు వచ్చాడు. తను అందంగా ఆకర్షణీయంగా అమర్చినవి చూస్తూ వాళ్ళు ఆనంద పడుతున్నా — బయటికి ఏమీ తెలియనీకపోవటం రావుకి నవ్వు తెప్పించింది. అలాగే చూస్తూ చివరి బల్ల దగ్గరకు వచ్చారు. గొంతు ఒకమాటు సవరించుకొన్నాడు.

"చూడండి—పార్వతీజీ వీటిని 'రే—చేప'లంటారు. ఇవి చాలా ఆకర్షణీయములైనవి మన దేశ సముద్ర ప్రాంతాలలో దొరకవు' అంటూ చేతిని తొట్టిలోఉంచి సున్నితంగా అరచేతిమీదుగా ఒక రే—చాప తీసి చూపాడు

మెర్క్యురీ లైట్లలా మెరుస్తున్న ఆ చేపను ఓ అమ్మాయి ముట్టబోయింది. "అహాహా! ముట్టకండి. ఇవి చాలా ప్రమాదం—ఖరీదయినవినూ" రావు మళ్ళీ చేపను తొట్టిలోకి విడిచిపెట్టాడు. రావు స్టైలు చూస్తుంటే పార్వతికి నవ్వాగడం లేదు. నాటకంలో హీరోలా బట్టీ పట్టినట్టు గడగడా వప్పచెబుతున్న అతనిని చూసి ఆమెకు నవ్వు వచ్చింది.

"భలేవారే! మీరు ముట్టుకొని—మేము ముట్టుకుంటే ప్రమాదమంటారేమిటి?" అంటూ హేళనగా బీకరులో చెయ్యిపెట్టి అట్ట ముక్కను పట్టినట్లు గుండ్రని బిస్కట్‌లాఉన్న ఆ 'రే' చేపను బయటికిపట్టి తీసింది పార్వతి.

వెంటనే ఆమె నరాలన్నీ ఒక్కసారి గింజుకొన్నాయి. అమ్మా!' అంటూ గట్టిగా చెయ్యి విదిలించికొట్టింది. 'రే — చాప నేలమీదపడి చచ్చివూరుకుంది

ఈమాటు పార్వతి — తనకు తగిలిన షాకు నుండి తేరుకునేటప్పటికి ఒక్క నిముషం పట్టింది. ఆమె ఎర్రని చెక్కిళ్ళు కందిపోయాయి. అవమానంతో గట్టిగా ఉఛ్వాస నిశ్వాసాలను సల్పుతూ రావు వైపు ఉగ్రంగా చూచింది పార్వతి.

రావు నవ్వుతూ 'జువాలజీ అంటే ఇంతేనండీ'

అన్నా..

# అంతిమ విజయం

(27-వ పేజీ తరువాయి)

ఆ మాటతో పార్వతి కంట్లో నీళ్ళు తిరిగాయి. పక్కనున్న అమ్మాయిలంతా గొడవ చేశారు. రామం కంగారుగా పరిగెత్తుక వచ్చాడు ఈ గొడవంతా చూచి "ఏమిట్రా రావు—ఇది" అన్నాడు

"ఏం లేదురా! ఈమె పొద్దున ఫిజిక్సుహాలులో ప్రవేసిస్తుండగానే షాకు ఇచ్చింది నేను అంతా చూపెట్టాక చివర ఇచ్చాను అంతే భేదం ఇంకా వివరం చెప్పాలంటే విను. ఒక్క ఫిజిక్సులోనే ఎలెక్ట్రిసిటీ ఉండదు జువాలజీలో జంతువులుకూడా షాక్ నివ్వగలవని నిరూపించాను. ఈ 'రే' చాప చూచావా దీన్ని ఒకవైపునుంచి ముట్టుకొని పైకి ఎత్తితే షాక్‌కొట్టదు రెండువైపునుంచి అట్టముక్కను పట్టినట్లు ఎత్తినట్లయితే దిమ్మతిరిగేలా షాక్ ఇస్తుంది అమ్మాయిగారు సరిగ్గా ఆపనే చేశారు అంతే" రావు కంఠంలో వింత విజయం స్ఫురించింది.

తన కూతురికి షాక్ తగిలిందని విన్న ప్రిన్సిపాల్ పరిగెత్తుకొంటూ వచ్చాడు. విద్యార్థులంతా గుమికూడారు పెద్దగొడవగా మారింది క్షణంలో పరిస్థితి.

ఇంతలో ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన రావు నాన్నగారు కూడ—అక్కడికే వచ్చారు. ప్రిన్సిపాలు ఆయన బాల్యమిత్రులు. "ఏమిట్రా" అంటే 'ఏమిట్రా' అనుకొన్నారు ఒకర్నొకరు చూచుకొని తరువాత ఇద్దరూ, తమ పుత్రికారత్నం పుత్రరత్నం చేసిన ఘనకార్యం తెలుసుకొని, ఇద్దరు అక్కడే తమ బిడ్డల్ని చీవాట్లుపెట్టారు ఇంతలో ప్రిన్సిపాల్ గారికి హఠాత్తుగా పెద్ద సందేహం వచ్చింది

"చూడు—రావ్ ఈ రే—చేపలు—అవుటాఫ్‌పోర్షన్ గదా? దీని విషయం నీకెలా తెలుసు" అని ప్రశ్నించాడు ఆయన కూడా జువాలజీ ప్రొఫెసరు.

"లైబ్రరీలో—ఏదో పుస్తకంలో చదివానండీ"నని గాడు రావు

"గుడ్!" తన కూతురికి షాకు నిచ్చినా రావుకి చదువుమీదగల శ్రద్ధను మెచ్చుకో లేకుండా ఉండలేకపోయాడు ప్రిన్సిపాల్ తరువాత ఇద్దరు మిత్రులూ కలిసి వీరిద్దరికి ముక్కు చెంపలు వేయించి స్నేహంగా ఉండాలనిచెప్పి— వెళ్ళిపోయారు.

* * *

ఎగ్జిబిషన్ ధర్మమా–ప్రిన్సిపాల్‌గారి–రావు తండ్రి వాళ్ళ స్నేహం ధర్మమా—ఏమయితే ఏమి ఒక శుభ ముహూర్తాన మిసెస్ పార్వతీరావుగా మారిన పార్వతీ, రావు — ఇద్దరు కంపార్టుమెంటులోంచి బయటికి చూస్తూ స్నేహితులకి టాటా చెబుతున్నారు రైలు బయలుదేరుతుందనగా పార్వతి స్నేహితురాండ్రు ఆమెకో ఈవినింగ్ క్యాప్ ఇస్తూ 'మీహనీమూన్ బహుమతి' అన్నారు.

పార్వతి సిగ్గుతో రావువైపు క్రీగంటిచూపు చూచింది మిత్రబృందం పకాలుమన్నారు. వెంటనే రామం అన్నాడు "ఒరేయ్ రావూ. మీరు బయలుదేరుతున్న బండి ఏదో తెలుసా "గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్" అని. మళ్ళీ నవ్వుల పువ్వులు రాలాయి.

రైలు బయలుదేరింది. రావు కిటికీలోంచి బయటికి చూస్తూ ఏమండ్రా ఇప్పుడే మంటారు!





నారసింహ లేహ్యం
బంగారుతో చేరినది మేహము, ధాతునష్టము, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు॥ డబ్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0
పి. సి. సి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

శ్రీబాలాంజనేయప్రశ్న
మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను అరండల్ పేట, గుంటూరు 2.

అబలసుధ
స్త్రీలసమస్తవ్యాధులకుగ్యారంటీ!
ప్రదరము, ఋతుశూల, అకాల బహిష్టు, అత్యుష్ణము, గుండెదడ, నడుము నొప్పులు మొ॥ హరించి బలము నిచ్చును.
ధర రు 3
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ 2

RATNAM'S N-OIL
అంగనరములు బలహీనతి చెంది. చిన్నదనమో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) గులకపేటబిల్డింగ్స్, ఆజంపూరాగానా గేట్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

మీ అందానికి

గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని తేతదనాన్ని కాంతిని తెచ్చును మొటిమలు, మచ్చలు, ముడుతల్లు, ఎండకువచ్చిననలుపును పోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీఅందాన్ని రోజు రోజుకి ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము వచ్చును వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును
జనితా ప్రొడక్ట్స్, ఏలూరు (ఆంధ్ర)
దుర్గా ప్రెస్